క్లుప్తంగా

బతుకమ్మ సంబరాలు జయప్రదం చేయండి

సిరిసిల్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ సంబరాలకు జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని మంత్రి సీతక్క కోరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హాజరై మాట్లాడారు. మహిళా సాధికారిత, మహిళల బలోపేతంపై సలహాలు సూచనలు చేశారు. ఈనెల 29న సరూర్‌నగర్‌లో జరిగే బతుకమ్మ సంబరాలకు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు స్థాయిలో 10 వేల బతుకమ్మలతో వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు పేర్కొన్నారు.

ముసురుకున్న వాన

సిరిసిల్ల: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వర్షం ముసురుకుంది. చందుర్తిలో అత్యధికంగా 32.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రుద్రంగిలో 29.8 మిల్లీమీటర్లు, వేములవాడ రూరల్‌లో 22.5, బోయినపల్లిలో 20.7, వేములవాడలో 21.9, సిరిసిల్లలో 20.8, కోనరావుపేటలో 23.8, వీర్నపల్లిలో 27.8, ఎల్లారెడ్డిపేటలో 19.1, గంభీరావుపేటలో 18.9, ముస్తాబాద్‌లో 18.2, తంగళ్లపల్లిలో 14.5, ఇల్లంతకుంటలో 19.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా సగటున 22.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

అధికారుల తీరుతో ఆగిన నిర్మాణాలు

ముస్తాబాద్: మండలంలో ఇసుక, మట్టి తరలింపునకు అనుమతులివ్వాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. అధికారుల తీరుతో మండలంలో నిర్మాణాలు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌వై మండల అధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు ఆంజనేయులు, కోడె శ్రీనివాస్ ఉన్నారు.

వైద్యశిబిరం

ఇల్లంతకుంట: రేపాక పంచాయతీలో శుక్రవారం స్వస్థ్ నారీ–స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం కింద ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ప్రత్యేక వైద్యుడు ఆర్థోపెడిక్ ధనరాజ్ పాల్గొని ఎముకలకు సంబంధించిన వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. 89 మందికి పరీక్షలు నిర్వహించినట్టు డాక్టర్ ప్రత్యూష తెలిపారు.

గంభీరావుపేట: ముస్తఫానగర్ గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు దీప్తి, నవ్య, ఎంఎల్‌హెచ్‌పీ హేమ, శిల్ప, ఏఎన్ఎం జ్యోతి, విజయ, ఆశ కార్యకర్తలు జ్యోతి, రాణి, విజయ, లత పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి చొరవతో మౌలిక వసతులు

ముస్తాబాద్: కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ చొరవతో మండలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ అన్నారు. గూడెం డబుల్ బెడ్‌రూంకాలనీలో ఎంపీ నిధులతో బోరు మోటారును శుక్రవారం ప్రారంభించారు. అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, కార్యదర్శి మీస సంజీవ్, మాజీ సర్పంచ్ చిట్నేని సరిత, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు, జిల్లెల్ల మల్లేశ్, ప్రశాంత్, అజయ్, కార్తీక్‌రెడ్డి, రాజు, నరేశ్, శాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఈకేవైసీ



గంభీరావుపేట: మండలంలోని ఉపాధిహామీ కూలీల ఈకేవైసీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెలాఖరు లోపు కూలీల ఈ–కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయాల వద్ద ఈజీఎస్ అధికారులు, సిబ్బంది కూలీల డిజిటల్ ఫొటో క్యాప్చరింగ్ సేకరించారు.

కోనరావుపేట: ఉపాధిహామీ పథకంలో పని చేసే కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎంపీడీవో శంకర్‌రెడ్డి, ఏపీవో మంచికట్ల శ్రీనివాస్ కోరారు.

చెక్కులు అందజేత

ఎల్లారెడ్డిపేట: హరిదాస్‌నగర్‌లో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.

రుద్రంగి: మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి కాంగ్రెస్ నాయకులతో కలిసి రూ.6.8లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను 18 మంది లబ్ధిదారులకు అందజేశారు.

కోనరావుపేట: కొలనూర్‌కు చెందిన మేర్గు పోశవ్వకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును నాయకులు వీరబోయిని తిరుపతి, బొల్గం కమలాకర్ అందజేశారు.

నగదు..

ఇల్లంతకుంట: పెద్దలింగాపురం పంచాయతీ సఫాయి సిబ్బంది ఏడుగురికి రూ.వెయ్యి చొప్పున జీపీ కార్యాలయంలో జితేందర్‌గౌడ్ అందజేశారు.



అమ్మమ్మ ఇంటికెళ్తాం



వేములవాడఅర్బన్: బతుకమ్మ పండుగ అంటేనే ఆనందంగా ఉంటుంది. మా ఊరు తిప్పాపూర్‌లో 7 రోజులకు సద్దుల బతుకమ్మ ఆడుతాం. మళ్లీ మా అమ్మమ్మ ఊర్లో 9 రోజులకు సద్దుల బతుకమ్మకు వెళ్తాం. సంతోషంగా గడుపుతాం.

– మానుక మనీషా, తిప్పాపూర్

రెండుచోట్లా ఆడుతాం



మా అమ్మవాళ్ల ఇంటికి 7 రోజుల సద్దుల బతుకమ్మ ఆడేందుకు వెళ్తాం. మళ్లీ మా అత్తగారింట్లో 9 రోజుల సద్దుల బతుకమ్మకు వస్తాం. రెండుసార్లు బతుకమ్మ ఆడే అవకాశముంటుంది. చాలా సంతోషంగా అందరం కలిసి ఆడుకుంటాం.

– బుర్ర లహరిక, సంకెపల్లి

అందరూ కలిసే పండుగ



బతుకమ్మ పండుగ వచ్చిందంటే 7 రోజులు సంబరాలు జరుపుకుంటాం. పండుగ వస్తోందంటేనే ఆనందంగా ఉంటుంది. సరదాగా కాలనీవాసులతో ఆడడమంటే చాలా సంతోషంగా ఉంటుంది. అందరూ కలిసే పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పక తప్పదు.

– వారాల కావ్య, వేములవాడ



గంభీరావుపేట: పూజలు చేస్తున్న కొండూరి రవీందర్‌రావు



కోనరావుపేట: నాగారంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు తదితరులు



బోయినపల్లి: తడగొండలో దుర్గామాత పల్లకి సేవ

జగన్మాతా.. నమోస్తుతే..

భక్తిభావం వెల్లివిరుస్తోంది. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం కావడంతో అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం మొక్కులు తీర్చుకున్నారు. కుంకుమ పూజలు, చండీయాగాలు, హోమాలు, పల్లకి సేవ, అన్నదానాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జై భవాని.. జైజై భవాని అంటూ భక్తులు అమ్మవారిని కొలుస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తంగళ్లపల్లిలో కుంకుమ పూజలు



ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్‌లో మహిళల కుంకుమ పూజలు



ఇల్లంతకుంటలో కుంకుమ పూజలు



చందుర్తి: బండపల్లిలో కంకుమ పూజ



వేములవాడలోని గాంధీనగర్‌లో కుంకుమార్చన



సిరిసిల్లటౌన్: మార్కండేయ యూత్ అసోసియేషన్ దుర్గామాత



ముస్తాబాద్: పోతుగల్‌లో చండీహోమం



గంభీరావుపేట: మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రమైంది. ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. వీధుల్లో వానర గుంపును చూసి ప్రజలు ఇళ్లలో తలుపులు వేసుకుంటున్నారు. కొన్ని ఇళ్లలోకి దూరి చిందరవందర చేస్తున్నాయి. దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వినీల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం.: 9553998124

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



రాజన్న ఆలయ ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు, యువతులు, బాలికలు శుక్రవారం ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నిమజ్జనం చేసి మొక్కుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల ఆర్టీసీ డిపో వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు



ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థులు



కోనరావుపేట: కనగర్తిలో..



గంభీరావుపేట: మండల సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చాకలి ఐలమ్మకు నివాళి



సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ కార్యాలయంలో..



నివాళి అర్పిస్తున్న ఎస్పీ మహేశ్ బిగితే

సిరిసిల్లటౌన్: తెలంగాణ మహిళలకు చిట్యాల ఐలమ్మ జీవితం.. ఆమె పోరాట పటిమ ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, మ్యాన రవి, గుండ్లపెల్లి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అఖిలపక్షం, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్, కోడం రమణ, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లక్రైం: జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతిని ఎస్పీ మహేశ్ బిగితే నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు నాగేశ్వరరావు, మధుకర్, ఆర్ఐలు రమేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల అర్బన్: పట్టణ పరిధిలోని చిన్న బోనాలలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ బొల్గం నాగరాజు, రజక సంఘం నాయకులు నివాళి అర్పించారు.

కోనరావుపేట: కనగర్తి, మర్తనపేట, నాగారం, సుద్దాలలో నిర్వహించారు. సుద్దాలలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: చాకలి ఐలమ్మ ఆశయాలు కొనసాగించాలని జిల్లా సీపీఎం కమిటీ సభ్యుడు గన్నారం నరసయ్య అన్నారు. పెద్ద లింగాపురం గ్రామంలో నివాళి అర్పించారు.

ముస్తాబాద్: భవిష్యత్ తరాలకు ఆదర్శ మహిళగా చాకలి ఐలమ్మ నిలుస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్, పోతుగల్, చిప్పలపల్లి, ఆవునూర్, గూడెం గ్రామాల్లో నివాళి అర్పించారు. సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎస్సై గణేశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: మండల కేంద్రంతోపాటు సముద్ర లింగాపూర్, కొళ్లమద్దిలో నిర్వహించారు. రజక సంఘాల నాయకులు, మాజీ జెడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, బీజేపీ నాయకులు గంట అశోక్, మల్లేశ్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హమీద్, వెంకటస్వామిగౌడ్, మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి పాల్గొన్నారు.

వీర్నపల్లి: మండలంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. వీరమాత చాకలి ఐలమ్మ అని అన్నారు. దేవయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బస్వాపూర్ గ్రామంలో నిర్వహించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల కేంద్రంతోపాటు విలాసాగర్, అనంతపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించారు. ఏనుగుల కనుకయ్య, సంబ లక్ష్మిరాజం, అలువాల ధర్మయ్య, చెల్లయ్య, రాజయ్య, భూమయ్య తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: గొప్ప వ్యక్తి చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు వెంకటాపూర్‌లో నిర్వహించారు. గుండారపు కృష్ణారెడ్డి, నర్సింలు, దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, అందే సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: రుద్రవరం, చీర్లవంచ గ్రామాల్లో నిర్వహించారు. నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ



తంగళ్లపల్లిలో పాల్గొన్న అధికారులు

తంగళ్లపల్లి: స్థానిక ఎన్నికల నిర్వహణపై పోలింగ్ సిబ్బందికి శుక్రవారం మండల కేంద్రంలోని రాజా ప్రవుల్లారెడ్డి ఫంక్షన్ హాలులో డీపీవో షరిఫుద్దీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్, ఎన్నికల నిర్వహణ, పోలింగ్, కౌంటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ, టీవోటీలు మహేందర్, ఉపేందర్, ఎంఈవో బూక్యా రాజు, ఎంపీవో మీర్జా అఫ్జల్ అహ్మద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.


వేములవాడఅర్బన్: అగ్రహారంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రాజీవ్‌మల్హోత్ర మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించాలన్నారు.

కోనరావుపేట: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు కోరారు. కోనరావుపేటలోని రైతు వేదికలో సార్వత్రిక ఎన్నికలపై పీవో, ఏపీవోలకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గంభీరావుపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల అధికారులకు స్థానిక సంస్థల ఎన్నికలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఇల్లంతకుంట: స్థానిక సంస్థల ఎన్నికల కోసం నియమితులైన పీవో, ఓపీవోలకు మండల కేంద్రంలో మధ్యాహ్నం శిక్షణ ఇచ్చారు.

ఉత్తమ ఫలితాల కోసం ప్రోత్సహించండి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కనకశ్రీ విజయ రఘునందన్

సిరిసిల్లకల్చరల్: భవిష్యత్తును నిర్మించుకునే దశల్లో ఇంటర్ కీలకమైందని, ఈ దశలో అధ్యాపకులతోపాటు తల్లిదండ్రుల తోడ్పాటుతో మరింత మంచి ఫలితాలను సాధించొచ్చని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కనకశ్రీ విజయ రఘునందన్ అన్నారు. శుక్రవారం కళాశాలలో జరిగిన పేరెంట్స్ మీట్‌కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లెక్చరర్లు శ్రీధర్, శశిధర్, కేదారేశ్వర్, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

చందుర్తి: ఇంటర్ విద్యను బలోపేతం చేయడానికి, నాణ్యమైన విద్యను ప్రభుత్వ కళాశాలల్లో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. కళాశాలలో పేరెంట్స్ సమావేశాన్ని నిర్వహించారు.

గంభీరావుపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. క్రీడా మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. బతుకమ్మ ఆడారు.

రుద్రంగి: ఇంటర్ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం, ఇంటర్ బోర్డు ప్రత్యేక చర్యలు చేపట్టిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భార్గవిదేవి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం నిర్వహించారు.

ఇల్లంతకుంట: ప్రతిరోజు పిల్లలను కళాశాలకు పంపాలని తహసీల్దార్ ఎంఏ ఫారుక్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ దేవరాజం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి నిర్మాణంతో దేశ నిర్మాణం

సిరిసిల్లటౌన్: వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని జిల్లా సహశారీరక ప్రముఖ్ ఎలిగేటి వంశీకృష్ణ పేర్కొన్నారు. సిరిసిల్ల శాఖ ప్రచార ప్రముఖ్ కొలిపాక కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం వందేళ్ల స్థాపన ఉత్సవాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారమన్నారు. గూడూరి భాస్కర్, కొలిపాక విష్ణు తదితరులు పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

ఎల్లారెడ్డిపేట: హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం శుక్రవారం నిర్వహించారు.

ఇల్లంతకుంట: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల కాలంలో అనేక విజయాలు సాధించిందని ముఖ్య వక్త బత్తిని ఆంజనేయులు అన్నారు. గాలిపెల్లి గ్రామంలో ఆర్ఎస్ఎస్ విజయ దశమి ఉత్సవం నిర్వహించారు.

సహకార సంఘం సేవలు జిల్లాకే ఆదర్శం

ఎల్లారెడ్డిపేట: ప్రాథమిక సహకార సంఘాలు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాయని, ఎల్లారెడ్డిపేట సహకార సంఘం అందించే సేవలు జిల్లాకే ఆదర్శంగా నిలిచాయని సింగిల్‌విండో చైర్మన్లు గుండారపు కృష్ణారెడ్డి, ఉచ్చిడి మోహన్‌రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట, అల్మాస్‌పూర్ ప్రాథమిక సహకార సంఘాల్లో శుక్రవారం 2 సంఘాల మహాజన సభలు నిర్వహించారు. 2024–25 వరకు ఆదాయ, వ్యయ నివేదికలను ప్రవేశపెట్టారు. సంఘం మానిటరింగ్ అధికారి షఫీయోద్దీన్, వైస్ చైర్మన్ సత్తయ్య, డైరెక్టర్లు, సీఈవో కిశోర్‌కుమార్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జనావాసాల్లోకి కొండచిలువ

సిరిసిల్లటౌన్: శ్రీనగర్‌కాలనీలో జనావాసాల్లోకి కొండచిలువ రావడం కలకలం రేపింది. వర్షం ధాటికి గురువారం రాత్రి కొత్త చెరువు వరద కాలువ ద్వారా నీరు ఇళ్ల చుట్టూ చేరి ముంపునకు గురయ్యాయి. ఆ నీటితోపాటు విషపూరిత పాములు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, నాయకులు స్పందించి నీళ్లు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

పారిశుధ్య పనులు బంద్

ఇల్లంతకుంట: మండలంలోని పంచాయతీ కార్మికులు శుక్రవారం పారిశుధ్య పనులు నిలిపేశారు. మండలంలో కొత్త పంచాయతీల కార్మికులకు 6 నెలల జీతాలు, కొన్ని పంచాయతీలకు 4 నెలల జీతాలు, మరికొన్ని పంచాయతీలకు 2 నెలల జీతాలు రావాల్సి ఉందని సఫాయి కార్మికుల మండల అధ్యక్షుడు వర్కోలు మల్లయ్య తెలిపారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

ఎల్లారెడ్డిపేట: మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఏపీఎం నర్సయ్య అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు నగదు రహిత లావాదేవీలపై అధికారులు మండల కేంద్రంలోని కావేరి మండల సమాఖ్య కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఇల్లంతకుంట: ప్యాక్స్ సర్వసభ్య సమావేశం కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు పర్సన్ ఇన్‌చార్జి చైర్మన్ రోడ్డ తిరుపతిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్లటౌన్: కేవీపీఎస్ జిల్లా కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లారపు ప్రతాప్‌కుమార్, జిల్లా కార్యదర్శిగా ఎర్రవెల్లి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా మూషం రమేశ్, గంగాధర నరేశ్, మీసా సుధీర్, సహాయ కార్యదర్శులుగా పసుల బాలరాజు, లంక నరేందర్, జింక అనుక, సభ్యులుగా గజ్జెల సుమన్, రిత్విక్ ఎన్నికయ్యారు.

విధుల బహిష్కరణ

సిరిసిల్లకల్చరల్: అసభ్యకరమైన పోస్టులతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కించపరిచిన న్యాయవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయవాదుల సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేసింది.

వేములవాడ: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన సిద్ధిపేటకు చెందిన ఇద్దరు అడ్వకేట్ల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తికి మద్దతుగా వేములవాడ న్యాయవాదుల సంఘం సంఘీభావం ప్రకటిస్తూ కోర్టు విధులను బహిష్కరించారు. వేములవాడ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా గుడిసె సదానందంకు బాధ్యతలను అప్పగించారు.

కానిస్టేబుల్‌ను అభినందించిన సీఐ

వేములవాడరూరల్: పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్‌ను సీఐ శ్రీనివాస్ అభినందించారు. కరీంనగర్ నుంచి వేములవాడకు వస్తుండగా కొత్తపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెదిర గ్రామానికి చెందిన అనిల్ ప్రాణాపాయ స్థితిలో ఉండగా.. గమనించిన రాజశేఖర్ వెంటనే సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు.

కేంద్ర మంత్రిని కలిసిన మరిమడ్ల గ్రామస్తులు

కోనరావుపేట: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మరిమడ్ల గ్రామస్తులు శుక్రవారం కలిశారు. కరీంనగర్‌కు వచ్చిన ఆయనను కలిసి గ్రామ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

శాస్త్రీయ సంగీత కచేరి

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న దేవీ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం భక్తి వాతావరణం నెలకొంది. స్వామివారి మహా మండపంలో శాస్త్రీయ సంగీత కచేరి వీనుల విందుగా జరిగింది.